విశాలాంధ్ర కృష్ణా జిల్లా

అల్లూరి సీతారామరాజుకు కలెక్టర్, ఎస్పీ నివాళులు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : అల్లూరి సీతారామరాజు గొప్ప స్వతంత్ర సమర యోధుడని కలెక్టర్ డీకె. బాలాజీ కొనియాడారు. మనెం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో, జిల్లా పోలీస్ కార్యాలయంలో కలెక్టర్, ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మిలు అలూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు తెల్ల దొరల శ్రమ, దోపిడి, అన్యాయాన్ని ఎదిరించి పోరాడే పోరాట పటిమ గిరిజనులలో కలిగించిన విప్లవ యోధుడని, తద్వారా దేశ స్వతంత్ర సంగ్రామంలో పోరాట స్ఫూర్తిని నింపిన మహనీయుడని కొనియాడారు. ఎస్పీ మాట్లాడుతూ మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు సాయుధ పోరాటం ద్వారానే భారత దేశానికి స్వతంత్ర్యం సిద్ధిస్తుందని నమ్మి, తాను నమ్మిన సిద్ధాంతం కోసం అతి చిన్న వయస్సు లోనే తన ప్రాణాలను తృణ ప్రాయంగా భావించి 27 సంవత్సరాల వయస్సుకు అమర వీరుడైన యోదుడని కొనియాడారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. వెంకటేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పిడి ప్రసాద్ కలిసి అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కె. చంద్రశేఖర రావు, జిల్లా వ్యవసాయ అదికారి ఎన్. పద్మావతి, జిల్లా ట్రెజరీ డీడీ. రవికుమార్, జడ్పిసిఇవో ఆనంద్ కుమార్ మరియు కలక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయంపై దృష్టిపెట్టాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : పెరటి తోటల పెంపకం ద్వారా ప్రకృతితో ప్రత్యేక అనుబంధం ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ అన్నారు. గురువారం ఉదయం కలక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాఠశాల ప్రాంగణంలో పెరటితోటలు పెంపకం, (కిచెన్ గార్డెన్స్)పై విద్య, అటవీ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీకె. బాలాజీ మాట్లాడుతూ పోషక విలువలు ఎక్కువగా ఉండే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తోటల పెంపకం వినియోగంతో ఆరోగ్య కరమైన జీవన విధానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. సేంద్రీయ పద్ధతుల ద్వారా మంచి ఆహారాన్ని పండించే విధానం,పర్యావరణపై విజ్ఞానాన్ని పెంపొందించడం, నేలల సంరక్షణ తదితర అంశాలపై పెరటి తోటల పెంపకం ద్వారా విద్యార్థులకు అవగాహన ఏర్పరచాలన్నారు. దీనిని ప్రోత్సహించేందుకు గాను జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 100 పాఠశాలల్లో పెరటి తోటల పెంపకంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ నేపద్యంలో ఈ నెల 10న మచిలీపట్నం, 11న గుడివాడ, 12న ఉయ్యూరు డివిజన్ పరిధిల్లో పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. తక్కువ స్థలంలో వివిధ రకాల పెరటి తోటల పెంపకానికి సంబంధించిన విత్తనాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని, ఘంటశాల విజ్ఞాన కేంద్ర ప్రతినిదులకు సూచించారు. అదే విధంగా పాఠశాల ఆవరణలో ప్రతి ఒక్క విద్యార్థి మొక్కను నాటి సంరక్షించే విధంగా ప్రోత్సహించాలని, అందుకు మొక్కల పంపిణీకి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అటవీ శాఖ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారిణి తాహేరా సుల్తానా, వ్యవసాయశాఖ జెడి. ఎన్. పద్మావతి ఉద్యానవన శాఖ అధికారిణి జె.జ్యోతి, పిడి డిఆర్‌డిఎ ఇన్‌చార్జ్ ఎవి. నాగేశ్వరరావు నాయక్, మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకును జేసీ తనిఖీ

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామానగరంలోని పెట్రోల్ బంకును గురువారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. బంకులో పెట్రోల్, డీజిల్ నాణ్యత, బంకు నిర్వహణ తీరు పరిశీలించారు. కొలతలు, రీడింగ్ విధానాన్ని పరిశీలన చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.సుమతి, లీగల్ మెట్రాలజీ జిల్లా ఏసీ టి.రాజేంద్రప్రసాద్, జిల్లా ఇన్‌స్పెక్టర్ ఈశ్వరరావు, ఇన్చార్జి ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, డీఎస్ఓ కార్యాలయ డీటీ హేమంత్, పీడీఎస్ డీటీ వెంకటేశ్వరరావు, వీఆర్వోలు కిరణ్, గోపీకృష్ణ, అమలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పింగళి వెంకయ్యకు ఘన నివాళి

విశాలాంధ్ర-చల్లపల్లి : జాతీయపతాక రూపశిల్పి పింగళి వెంకయ్య తెలుగువారు కావటం ప్రతి తెలుగువారికీ గర్వకారణమని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. గురువారం చల్లపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య వర్ధంతి కార్యక్రమం జరిగింది. స్థానిక జడ్పీ పాఠశాల ఆవరణలోకి వెంకయ్య విగ్రహానికి సర్పంచ్ కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వెంకయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, కార్యదర్శి పివి. మాధవేంద్రరావు, నేతలు రావి చిట్టి, మోర్ల శివ, బొందలపాటి వీరబాబు, పిండి రేవతి, అడపా రవి, పైడిపాముల రాజేంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్ కె.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. తొలుత గ్రామపంచాయతీ కార్యాలయంలో పింగళి వర్ధంతి, అల్లూరి జయంతిని నిర్వహించారు.

అల్లూరి త్యాగం అజరామరం : కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ సమక్షంలో మండల పరిదిలోని మణిమేశ్వరం గ్రామంలోని రాజుల కాలని వద్ద ఉన్న అల్లూరు సితారామరాజు విగ్రహం వద్ద ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అల్లూరి చిత్రపటానికి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఎ కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, సాయుధ పోరాటంతోనే భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని అల్లూరి సీతారామరాజు తాను నమ్మిన సిద్ధాంతం కోసం అతి చిన్న వయసులోనే తన ప్రాణాలను తృణ ప్రాయంగా భావించి, 27 ఏళ్ల ప్రాయంలోనే అమరుడైన యోధుడని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అద్యక్షులు కూనపురెడ్డి వీరబాబు ,బొర్ర కాశీ,జక్రయ్య ,తదితరులు పాల్గోన్నారు .....

కోసూరులో మన్యం వీరుని జయంతి

విశాలాంధ్ర-కూచిపూడి : విప్లవ వీరుడు,బ్రిటిష్ పాలకుల అకృత్యాలకు పోరాడి వారి తుపాకిగుళ్ళకు బలైన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను మొవ్వ మండలంలోని కోసూరు గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ నేటి యువతరానికి స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు చిందా వీర వెంకట నాగేశ్వరరాజు(బుజ్జి), మురాల శ్రీనివాసరావు, బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షులు డాక్టర్ కే .నరసరాజు, సీపీఐ పామర్రు నియోజకవర్గ సహాయ కార్యదర్శి కోసూరు వెంకట అప్పారావు, కోసూరు శాఖ సిపిఐ కార్యదర్శి బోరుకాటినరసింహరాజు, గ్రామస్తులు వెంకటేశ్వరరాజు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో రాత్రి నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెదముత్తేవిలోని క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా అల్లూరి జయంతి

విశాలాంధ్ర-గుడివాడ : మన్యం వీరుడిగా పేరు పొందిన అల్లూరి సీతారామరాజు దేశభక్తి కలిగిన నాయకుడు తెల్లదొరల బానిసత్వం నుండి భారతీయుల విముక్తి కోసం పోరాడిన మన్యం దొర అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను నిర్వహించుకోవటం అభినందనీయమనీ గౌరవ అధ్యక్షులు గాదిరాజు జగ్గారాజు, అధ్యక్షులు కనుమూరి భాస్కర్‌రాజులు అన్నారు. గురువారం స్థానిక నూతన మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసిన నివాళ్ళు అర్పించారు. గుడివాడ క్షత్రియ సేవ సమితి, స్మారక కమిటిల అధ్వర్యంలో సీతారామరాజు 127వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతారామరాజు స్మారక కమిటీ అధ్యక్షులు సాగిరాజు ఉదయభాస్కరరాజు, కార్యదర్శి కోసూరి కామరాజు(రవిరాజు), రాష్ట్ర నాయకులు ఎంవిఎస్ పున్నం రాజు, క్షతియ పెడరేషన్ నాయకులు రుద్రరాజు విజయ్‌కుమార్‌రాజు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

ఏరియా అసుపత్రిలో ... స్థానిక అన్నే నరసింహరావు, అన్నే పుష్పలీలావతి ఏరియా హాస్పటల్‌లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరాదేవి, వైద్య సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసుపత్రి సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

మండలంలో అల్లూరి సీతారామరాజు జయంతి



విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలో అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా గురువారం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, సాగర్ రాణి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పతాక రూపకర్త"పింగళి"వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : మువ్వన్నెల జెండా రూపకర్త, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు పింగళి వెంకయ్య వర్ధంతి వేడుకలు గురువారం ఆయన జన్మస్థలమైన కృష్ణాజిల్లాలోని మొవ్వమండలం భట్లపెనుమర్రు గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ గ్రామ ప్రథమ పౌరురాలు మట్టా ఇందిర ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొన్ని గంటల వ్యవధిలో జాతీయ పతాకాన్నిరూపొందించిన పింగళి వెంకయ్యలాంటి మహనీయులు జన్మించిన గ్రామానికి సర్పంచ్.గా కొనసాగడం పూర్వజన్మ సుకృతమనిపేర్కొన్నారు. ఆ మహనీయునికి "భారతరత్న" ఇవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలసాని వెంకటరత్నం, పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి దేగల ఝాన్సీ లక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పూజ్య బాపూజీ మహాత్మా గాంధీవిగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయంత్రం పామర్రు నియోజకవర్గం ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామస్థాయి ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల బంద్ విజయవంతం

విశాలాంధ్ర-గుడివాడ : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుడివాడలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణంగా నిర్వహించినట్లు ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ ఎస్.కె సాదిక్ తెలిపారు. గురువారం పట్టణంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను నిర్వహించినట్లు ఏఐఎస్ఎఫ్ నాయకుడు సాదిక్ మాట్లాడుతూ అసమర్థ ఎటిఏను రద్దు చేయాలన్నారు. ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం ఇటీవల అమోదించిన నెట్ స్కోర్ విధానాన్ని వెన్నకి తీసుకోవలన్నారు. వీటితో పాటు పాఠశాల మూసివేత, కేంద్ర నిర్వహిస్తున్న పరీక్షలు రాష్ట్రప్రభుత్వనికి అప్పగించాలన్నారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర-కూచిపూడి : శ్రీ గురుదత్త సాయి సేవా సొసైటీ చిందాశ్వే తాదేవి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా మొవ్వ మండలం కోసూరు చిందా శ్వేతా దేవి కళ్యాణ మండపం లో గురువారం నిర్వహించిన కృష్ణాజిల్లా స్థాయి వక్తృత పోటీలకు విద్యార్థులనుంచి స్పందన లభించింది. ఈ పోటీలకు పామర్రు, అవనిగడ్డ, పెడన, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గాల లోని పలుప్రాంతాల నుంచి హైస్కూల్ విద్యార్థులు60 మందికి పైగాతరలివచ్చారు. మొదటి మూడు స్థానాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.6 వేలు అందజేశారు. శ్రీ గురుదత్త సాయి సేవా సొసైటీ కృష్ణా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.కడిమెళ్ళనరసరాజు అధ్యక్షతన జరిగింది.

థియరీ పరీక్షలు ప్రారంభం

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి శ్రీ సిద్ధేంద్రయోగి నాట్యకళాపీఠంలో కూచిపూడి నాట్యంలో సర్టిఫికెట్, డిప్లమో కోర్సులలోమూడురోజుల పాటుజరిగేథియరీ పరీక్షలు గురువారం ప్రారంభమైనాయి. నాలుగు సంవత్సరాల సర్టిఫికెట్ కోర్సులో 35 మంది విద్యార్థులకు 28 మంది విద్యార్థులుహాజరైనట్లు ఇన్విజిలేటర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు తెలిపారు. ఈ పరీక్షలకు పరిశీలకులుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ డాన్స్ లెక్చరర్ (ఫ్యాకల్టీ) డాక్టర్ విజయపాల్ పాత్ లోతు వ్యవహరించారు. కళా పీఠం ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు సూచనలతో ఎగ్జామినేషన్ ఆఫ్ చీఫ్ సూపరింటెండెంట్ గా వ్యవహరిస్తున్నవైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ వెల్లడించారు. అలాగే శుక్ర, శనివారాలలో డిప్లమో కోర్స్ థియరి పరీక్షలు జరుగుతాయని ఆయన వివరించారు.

పైళ్లదగ్ధంలో దోషులను ఎవరిని వదలం : మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర మచిలీపట్నం టౌన్ : మైనింగ్ శాఖ ఫైల్స్ దగ్ధంపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించామని మైనింగ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ, ఈ ఘటనలో కొంతమంది అధికారుల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తుందని ఈ ఘటనలో భాగస్వాములైన ఏ ఒక్కరిని ఉపేక్షించమని, గత ప్రభుత్వంలో తప్పిదాలను తప్పించుకుని క్రమంలోనే ఈ ఘటన జరిగినట్లుతెలుస్తుందని అన్నారు.

బాలకృష్ణకు కళాపీఠం కార్యక్రమాల నిర్వహణ

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి పీఠంలో రోజువారి కార్యక్రమాల నిర్వహణ కోసంవైస్ ప్రిన్సిపాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ(కాంట్రాక్ట్)కు ఆదేశాలు జారీచేస్తూ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు (పూర్తి అదనపుబాధ్యతలు) ఉత్తర్వులు అందజేశారు. ఆయన కూచిపూడి నాట్య కళపీఠం ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. తాను శ్రీశైలం ప్రాంగణంలోని చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠంలో పురావస్తు శాఖువాస్తు శాస్త్ర పీఠం అసోసియేట్ ప్రొఫెసర్.గా పనిచేస్తున్నందునకూచిపూడి ప్రాంగణంలో నిర్వహించే పలు కార్యక్రమాలకు హాజరు కాలేననిపేర్కొంటూ తన ప్రతినిధిగా డాక్టర్ చింతా రవి బాలకృష్ణ సునియమించారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు వెంటనే ఇవ్వాలి

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : మచిలీపట్నం సర్వజన ఆస్పత్రి శానిటేషన్ మరియు సెక్యూరిటీ విభాగాల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బందికి జీతాలు, ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ వంటివి వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ నాయకులు లింగం ఫిలిప్ అన్నారు. యూనియన్ నాయకులతో కలిసి చెల్లింపులలో జరుగుతున్న జాప్యం గురించి మెడికల్ సూపరింటెండెంట్‌కు గురువారం వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, సిబ్బందికి జీతాలు పిఎఫ్ ఈఎస్ఐ వంటివి సదరు కాంట్రాక్టర్ సిబ్బంది అకౌంట్లో పడనందున ఈ రోజున ఉద్యోగులతో కలిసి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ కువినతిపత్రం ఇచ్చామని, దీనిపై ఆయన సానుకూలంగాస్పందించిత్వరలో కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ నాయకులు,సంబంధిత అధికారులతోజాయింట్ మీటింగ్ వేసి సమస్యను పరిష్కరిస్తానని హామీఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ నాయకులు బెల్లంకొండ కోటేశ్వరరావు, యూనియన్ నాయకులు అంజని కుమార్, ఏఐటీయూసీ సభ్యురాలు నాగేశ్వరమ్మ, ఉద్యోగులు పాల్గొన్నారు.

బంటుమిల్లి డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- డిగ్రీ కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీల్లో అడ్మిషన్లు ప్రారంభించామని డిగ్రీ చదివే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్ జగన్‌మోహన్‌రావు గురువారం తెలిపారు. కళాశాలలో అత్యంత ప్రతిభావంతులైన అధ్యాపక బృందం ఉన్నారని వారి సేవలను నూతన విద్యార్థులు ఉపయోగించుకోవలసినదిగా కోరారు. కళాశాలలో తృతీయ సంవత్సరం డిగ్రీ విద్యార్థులకు ఇంటర్ షిప్ జరుగుతుందని, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ముమ్మరంగా తరగతులు జరుగుతున్నాయన్నారు. కళాశాలలో ఇప్పటికే జాతీయ సేవా పథకం తో పాటు అత్యాధునికమైన కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యాలను కలిగి ఉందని, ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వ నిధులు ఐదు కోట్లతో కళాశాలలో విభిన్నమైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని, ఈ సదవకాశాన్ని మన పరిసర ప్రాంతాల్లోని అర్హత కలిగిన విద్యార్థులందరూ ఉపయోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు...

నిజాయతీ నిబద్ధత గల నేత బచ్చుల అర్జునుడు

విశాలాంధ్ర-గన్నవరం : నిజాయతీ నిబద్ధత గల నాయకుడు బచ్చుల అర్జునుడు అని గన్నవరం నియోజకవర్గ బి సి అధ్యక్షులు మోదుగుముడి సత్యనారాయణ అన్నారు. గురువారం. గన్నవరం టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ బ్యాచుల అర్జునుడు 65 వ జయంతి నిర్వహించారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ నిజాయతీ నిబద్ధత నాయకుడు పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన నేత అర్జునుడు అన్నారు.సామాన్య కార్యకర్త నుండి రాష్ట్ర క్రమశిక్షణ పార్ట్ అధ్యక్షులుగా ఎడిగిన నేత అర్జునుడు అన్నారు. తొలుత చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మోదుగుమూడి సత్యనారాయణ, మేడేపల్లి రమ, బోడపాటి రవి కుమార్, నరేష్, తాటిపాముల నాగయ్య, కొండపల్లి వెంకటేశ్వరరావు, బుస్సే నాగప్రసాద్, జొన్నలగడ్డ సుధాకర్, ఫిరోజ్, అడుసుమిల్లి నవీన్, కాట్రగడ్డ అరుణ, దేవినేని సులోచన, మల్లేశ్వరి, అన్నే జ్యోతిలక్ష్మి, బడుగు ఝాన్సీ, కారంపూడి కుమారి, కె. శివాజి, అలుగోజి నాగబాబు, జువ్వపూడి సురేష్, చలసాని సత్యనారాయణ, మోర్ల నాగబాబు, గరిమెళ్ళ కేశవరావు, టి. రవికుమార్, ఏలూరి ఉపేంద్ర, సి.యస్.గోపి, కొలుసు రాంబాబు, దారం విజయ్, దేవినేని సురేష్, తంగిరాల శ్రీనివాసరావు, మేడేపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాపీఠం ప్రిన్సిపాల్‌గా శ్రీనివాసరావు బాధ్యతలు

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం ప్రధాన ఆచార్యులు(పూర్తి అదనపు బాధ్యతలు)గా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీశైలం ప్రాంగణంలోని చరిత్ర సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠం లో పురావస్తు శాఖ వాస్తు శాస్త్ర పీఠం అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ ఎం శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఓ ఎస్ డి (ఆఫీసర్ ఆన్ డ్యూటీ) ఆచార్య వి. నిరీక్షణ బాబు తో కలిసి కూచిపూడి ప్రాంగణంలో బాధ్యతలను తీసుకున్నారు.గతనెల 30వ తేదీన పదవీ విరమణ చేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి నుంచి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కళా పీఠం లో ఆయనను విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, కళాపీఠం పర్యవేక్షకులు పి. పార్థసారథి, సీనియర్ అసిస్టెంట్ ఎన్ వెంకటేశ్వరరావు,టీచింగ్ అసిస్టెంట్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని (సంగీతం), శ్రీ బాలా త్రిపుర సుందరి గ్రంథాలయ పాలకులు వైవి ఫణి కుమార్, సబార్డినేట్ సుశీల, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి చాలువాతో పూలదండతో, బొకేతో సత్కరించారు.

వాసుదేవరెడ్డి, నానిలపై చర్యలు తీసుకోవాలి : దుగ్గిరాల

విశాలాంధ్ర-గుడివాడ : గతంలో ఏపిఎస్‌బిసిఎల్ (బేవరేజ్) గోడౌన్ విషయంలో తమను మోసం చేసి బెదిరించిన బేవరేజ్ కార్పొరేషన్ ఎండిగా వచ్చిన వాసుదేవ రెడ్డి తన తల్లి దుగ్గిరాల సీతమహాలక్ష్మీ అనుచిత వాఖ్యలు చేయడం మనస్థాపంతో మృతి చెందారని మాజీ బేవరేజ్ కార్పొరేషన్ కాంట్రాక్టర్ దుగ్గిరాల ప్రభాకర్ ఆరోపించారు. గురువారం స్థానిక ఆటోనగర్ లో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో గుడివాడలో చేసిన అవినీతిపై వాసుదేవరెడ్డి, మాజీ మంత్రి కొడాలి నాని, అప్పటి ఉమ్మడి కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ మాధవిలతారెడ్డిలపై సిఐడి సీట్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా గతంలో పబ్లిక్ టెండర్ ద్వారా కేవలం స్క్వేర్ ఫీట్‌కు నాలుగు రూపాయలకు తన తల్లి సీతామహాలక్ష్మి ఏపీ బేవరేజెస్ గుడివాడ గోడౌన్ దక్కించుకున్నారని, ఆయన బూతులతో మనస్థాపన చెందిన తన తల్లి సీతామహాలక్ష్మి జూన్ నెలలో మృతి చెందినట్లు తెలిపారు. గోడౌన్ క్యానోపి(వరండా)కు ఎటువంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేకపోయినా, పద్మారెడ్డికి లబ్ధి చేకూర్చేలా ప్రతినెల లక్ష 12వేలు అదనంగా చెల్లిస్తున్నారన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో పద్మారెడ్డి అల్లుడైన ఐఆర్ఎస్ అధికారి కర్రీ రామ్‌గోపాల్‌రెడ్డి కూడా భాగస్వామ్యం ఉందని ఆరోపించారు.

పింగళి వెంకయ్య, అల్లూరికి ఘన నివాళి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతి సందర్భంగా కళాశాల సెమినార్ హాల్ లో ప్రిన్సిపాల్ ఎస్ జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి గురువారం ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సీతారామరాజు మన్యం ప్రాంతంలో గిరిజనులకు విప్లవంతో పాటు చైతన్యాన్ని పరోపకారాన్ని నూరిపోసిన మహనీయుడుగా ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దేవ జయరాజ్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి జీవి ఆనంద్ కుమార్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ హేమాలిని దేవి, అధ్యాపకులు సత్య రాజేష్, జోత్స్న, సుజాత, ప్రమోద్ విద్యార్థులు పాల్గొన్నారు.

సత్యనారాయణ కుటుంబానికి ఏపీయూడబ్ల్యూజే నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ఏపీయూడ బ్ల్యూజే ఉమ్మడి కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండల ఈసీ మెంబరు,పెడన నియోజకవర్గం రిపోర్టర్ గనియాడ సత్యనారాయణ కుటుంబాన్ని ఏపీ యూడబ్ల్యూజే నాయకులు గురువారం పరా మర్శించారు. జూలై 26వ తేదీన సత్యనారా యణ మాతృమూర్తి చంద్రమ్మ మృతిచెందగా గురువారం యూనియన్ నాయకులు కృత్తివెన్నులోని సత్యనారాయణ ఇంటికి వెళ్లి చంద్రమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. సత్యనారాయణను పరామర్శించిన వారిలో కృష్ణాజిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు, ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు నందిగామ శివ శంకర వరప్రసాద్, పైడిపాముల అశోక్ కుమార్, అడపా సాయిబాబు, పెడన నియోజకవర్గం యూనియన్ సభ్యులు ఎం గంగాధర్, బంటుమిల్లి యూనియన్ సభ్యులు మాగంటి కనక చింతయ్య, పులి మల్లికార్జునరావు, మచిలీపట్నం యూనియన్ నాయకుడు నాగేశ్వరరావు, కృత్తివెన్ను మండలం ఏపీయూడబ్ల్యూజే, ప్రెస్ క్లబ్ నాయకులు రామకృష్ణ, కేశవులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-చల్లపల్లి : దేశంలో అపారమైన అనుభవం ఉన్న రాజకీయనేత సీఎం నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రంలో విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందని ఎస్టీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దేవరపల్లి సురేష్బాబు అన్నారు. పురిటిగడ్డ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు, ఇతర విద్యాసామాగ్రిని సురేష్ బాబు అందచేశారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

నీట్ పేపర్ లీకేజిపై విచారణ కోరితే ...

అక్రమ అరెస్టులు సిగ్గుచేటు

విశాలాంధ్ర-విజయవాడ: నీట్ పరీక్షా పేపర్ లీక్‌పై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి వేంటనే రాజీనామా చేయాలని, రాష్ట్రాల పరిధిలోనే నీట్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ లో భాగంగా మొఘల్రాజపురం సిద్దార్థ కాలేజీ వద్ద బంద్ చేయిస్తున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు, పీడీఎస్‌యూ జాతీయ నాయకులు రామకృష్ణ, ,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అశోక్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు భూషణం, ఇతర వామపక్ష విద్యార్థి సంఘాలు నాయకులను అరెస్టు చేయడం సిగ్గు చేటు అని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర బాబు, నక్కి లెనిన్ బాబు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నేరస్తులను పట్టుకోమంటే విద్యార్థి సంఘాలు నేతలను అరెస్టు చేయడం దారుణం అన్నారు. బంద్ సందర్భంగా అరెస్టు అయిన నేతలను దోనేపూడి శంకర్‌తో కలిసి మాచవరం పోలీస్ స్టేషన్‌కి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవింద రాజులు, సహాయ కార్యదర్శి శింగం శెట్టి మోహన్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

నేతలకు పరామర్శ :

విద్యాసంస్థల బంద్ సందర్భంగా అరెస్టు అయిన నేతలను మాచవరం పోలీస్ స్టేషన్‌లో పరామర్శించిన సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర, నక్కి లెనిన్ ఉన్నారు.

ఉచిత ఇసుక పాలసీపై ఏఐటీయూసీ హర్షం

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు చేసిన నారా చంద్రబాబునాయుడు సీఎంగా ప్రమాణం చేసిన తర్వాత భవన నిర్మాణ కార్మికులను ఆదుకొనుటకు ఇసుక ఉచిత పాలసీని ప్రవేశ పెట్టటం పట్ల ఏఐటీయూసీ హర్షం వ్యక్తం చేసింది. విజయవాడ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూ) కార్యాలయంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎస్ వెంకటసుబ్బయ్య, రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా భావన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న సుమారు 42 వేల క్లెయిమ్‌లు పరిష్కరించి వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర డిప్యూటీ కార్యదర్శి చెల్ల రమణ, సంయుక్త కార్యదర్శులు పిసా నాగేశ్వరరావు, ఆర్ ప్రభుదాస్ కోశాధికారి జగుబిల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక విధానం పటిష్టంగా అమలు చేయాలి

8 స్టాక్ పాయింట్లలో 3,69,588 క్యూబిక్ మీటర్ల మేర ఇసుక

డీఎల్ఎస్‌సీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.జీ.సృజన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రజాప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలుచేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్‌సీ) సమావేశం గురువారం జరిగింది. జిల్లాలోని వివిధ ఇసుక స్టాక్ పాయింట్లలో నిల్వలు, ఉచిత విధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 12 ఇసుక నిల్వ కేంద్రాలకు 8 కేంద్రాల్లో 3,69,588 క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులో ఉందని తెలిపారు. ఇసుక తవ్వకం, లోడింగ్, రవాణా ఖర్చు, సీనరేజ్ ఫీజు నామమాత్రంగా వినియోగదారుల నుంచి వసూలు చేయడం జరుగుతుందని, ఈ మొత్తం నేరుగా జిల్లా, మండల పరిషత్తులు, పంచాయతీలకు ఆదాయం లభించటంతో పాటు రీచ్ ప్రాంత రహదారులు, ర్యాంపులు అభివృద్ధికి వినియోగిస్తారన్నారు. ఇసుక నిల్వ కేంద్రాల వద్ద నామమాత్రపు రుసుం వివరాలను ప్రదర్శించాలని సూచించారు. ప్రభుత్వం ఆన్‌లైన్ అనుసంధాన ఇసుక విధాన రూపకల్పనకు కసరత్తు చేస్తున్నందని, ఈలోగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉచిత ఇసుక విధానాన్ని మైన్స్ అండ్ జియాలజీ, రెవెన్యూ, రవాణా, పోలీస్ శాఖల అధికారులు పటిష్ట అమలుకు కృషిచేసేందుకు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని, ఇసుక కొరత లేకుండా ఇసుక పాయింట్లను గుర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ డీడీ వెంకటేశ్వర్లు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ రమణ, డీపీవో శివప్రసాద్‌యాదవ్, గ్రౌండ్ వాటర్ డీడీ నాగరాజు, డీటీసీ పురేంద్ర, పీసీబీ ఈఈ శ్రీనివాసరావు, వివిధ మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు. కంచికచర్ల మండలం పెండ్యాల ఇసుక రీజ్‌లో 19,781 క్యూబిక్ మీటర్లు, నందిగామ మండలం మాగల్లులో 36,366, చందర్లపాడు మండలం కొడవటికల్లు 9,713, వత్సవాయి మండలం అల్లూరుపాడులో 3,040, జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లిలో 56,820, వత్సవాయి మండలం పోలంపల్లిలో 922, కంచికచర్ల మండలం కీసరలో 1,49,703, కంచికచర్ల మండలం మొగులూరులో 93,243 క్యూబిక్ మీటర్లు ఇసుక అందుబాటులో ఉందని తెలిపారు.

భావితరాలకు అల్లూరి స్ఫూర్తి

విశాలాంధ్ర-విజయవాడ: భావి తరాలకు విప్లవ స్ఫూర్తి అల్లూరి సీతారామరాజు అని అల్లూరి స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక దాసరి భవన్ వద్ద విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, స్వయం పాలన కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టి బ్రిటీష్ పాలకులతో పోరాడిన అల్లూరి త్యాగం గొప్పదన్నారు. స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఎందరికో స్ఫూర్తి కలిగించిన ఆయన అమరత్వం అజరామరమని నిస్వార్థ స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోన్నతమైన శక్తి అని కొనియాడారు.

భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి అన్నారు. ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్య పోరాటం కోసం 27 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన గొప్ప వీరుడు అన్నారు. రెండు సంవత్సరాల పాటు బ్రిటీషర్లకు కంటినిండా నిద్రలేకుండా గడగడలాడించిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు. నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులైన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్న మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. ఆంగ్లేయులకు ఎదురు నిలబడి పోరాడి, తెల్ల దొరల తలలు తిరిగేలా చేసిన వీరుల్లో తెలుగు గడ్డ మీద పుట్టిన బిడ్డ అల్లూరి ఒకరన్నారు. అడవినైనా తగలబెట్టేందుకు నిప్పు రవ్వ చాలన్నట్లుగా ఒక్కడే సైన్యాన్ని నిర్మించుకుని ఉద్యమ బాట సాగించారని, ఆంగ్లేయుల అరాచకాలకు ఎదురొడ్డి గిరిజన బిడ్డలకు అండగా నిలిచారని చివరికి బ్రిటిష్ వారి చేతికి చిక్కి అమరుడయ్యారన్నారు.

నిర్లక్ష్యాన్ని గురైన జాతుల అభ్యున్నతి కోసం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటాన్ని, త్యాగాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో జరుగుతున్న అసమానతలపై , ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు కేవీ. భాస్కర రావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవింద రాజులు, ఏఐటీయూసీ ఆటో వర్కర్క్ యూనియన్ నగర కార్యదర్శి గుడాల జనార్ధన్, డివిజన్ పార్టీ కార్యదర్శి మన్నెం.సుబ్బయ్య, ఏఐవైఎఫ్ నగర సహాయ కార్యదర్శి శింగంశెట్టి మోహన ప్రసాద్, శీరం రవి,హరీష్, గాడి అజయ్, పుచ్చల శ్రీను, జోసఫ్,ప్రసాద్,సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు జయంతి

విశాలాంధ్ర-నందిగామ : నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం నందు గురువారం శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ రవీంద్రరావు పూల మాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నందిగామ డివిజనల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సమ్మె విజయవంతం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం విస్సన్నపేటలో జరిగిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. మండలంలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు మూతబడ్డాయి. ఈ సందర్భంగా విస్సన్నపేటలో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. విద్యావ్యవస్థ నిర్వహణలో విఫలమైన కేంద్రప్రభుత్వం విధానాలను ఈ సందర్భంగా పలువురు విద్యార్థిసంఘాల నేతలు విమర్శించారు.

పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ 6వ డివిజన్ కార్యదర్శి పడాల కనకారావు (పెద్దబాబు) సతీమణి పడాల పార్వతమ్మ 4వ వర్ధంతి సందర్భంగా గురువారం అనాధలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 7వ డివిజన్ నాయకులు విజయ్, 24వ డివిజన్ కార్యదర్శి ముగడ కరుణాకర్, నాయకులు చేతు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నటుడు రాంపిళ్ళ మృతి జీర్ణించుకోలేనిది

విశాలాంధ్ర-విజయ వాడ కల్చరల్ : రంగస్థల, బుల్లితెర నటులు, నిర్మాత, మహేశ్వరీ ప్రసాద్ నాటక కళాపరిషత్ వ్యవస్థాపకులు రాంపిళ్ళ మోహనకృష్ణ లేని లోటు కళా రంగానికి తీరనిదని, ఆయన హఠాన్మరణం దిగ్భ్రాంతి కరిగించిందని, ఆయన మృతి జీర్ణించుకోలేనిదని పలువురు కళా రంగ, కళా సంస్థల ప్రముఖులు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం గాంధీ నగరం ప్రెస్ క్లబ్ లో ఉత్తమ రంగస్థల నటుడు రాంపిళ్ళ మోహనకృష్ణ సంస్మరణ సభ జరిగింది. సంస్మరణ సభలో గోళ్ళ నారాయణరావు, వేముల హజరత్తయ్య గుప్తా, నందివాడ నాని, అనంత హృదయ రాజ్, పిల్లా నటరాజ్ లు ఉత్తమ నటుడిగా బహుమతులు, నంది అవార్డును కూడా అందుకున్న నటుడు మోహనకృష్ణ అని అన్నారు. స్నేహశీలి, సేవా తత్పరుడు, ఆదరణా భావం కలిగిన మంచివాడు, కళాకారులకు వృత్తిపరమైన ప్రోత్సాహాన్ని అందించే మనసున్న వ్యక్తి మోహనకృష్ణ అని అన్నారు. కళాశాల స్థాయి నుంచే నటుని ప్రస్థానం ప్రారంభించిన అతను తల్లిదండ్రుల పేరిట పరిషత్తును స్థాపించి వ్యయ ప్రయాసల కోర్చి పోటీలు కూడా నిర్వహించి కళాకారులకు అభిమాన పాత్రుడ య్యాడని అన్నారు. కళాకారులందరూ క్రమశిక్షణతో, విలువలు కాపాడుతూ వారి జీవన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ కళను బ్రతికించాలని అన్నారు.

మన్యం విప్లవ వీరుడు 'అల్లూరి'

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్వాతంత్రోద్యమ చరిత్రలో తెల్ల దొరలకు సింహస్వప్నంగా నిలిచిన పోరాట యోధుల్లో అల్లూరి సీతారామరాజు ఒకరని జిల్లా వాకర్స్ క్లబ్ గవర్నర్ చిన్నం రామకృష్ణ అన్నారు. గురువారం బీఆర్‌టీయస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తన పోరాట పటిమతో బ్రిటీష్ సైన్యాన్ని వణికించారని అన్నారు. మన్యం ప్రాంతంలో గిరిజనులను సమీకరించి బ్రిటీష్ ప్రభుత్వం పై తిరుగుబాటు చేసి కొన్నేళ్లపాటు సమరశీల ఉద్యమాలకు అల్లూరి సీతారామరాజు నాయకత్వం వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ డిప్యూటీ గవర్నర్లు డాక్టర్ బ్రహ్మదేశం వసంత్ కుమార్, ఇమ్మానేని కృష్ణ ప్రసాద్, రీజనల్ కార్యదర్శి కొండాయగుంట రాము, డాక్టర్ నాగ మల్లీశ్వరి, షఫీవుల్లా, లయన్స్ నాయకురాలు దుంపల లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తి అజరామరం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్వాతంత్రోద్యమంలో ఎందరికో స్ఫూర్తిని కలిగించిన అల్లూరి సీతారామరాజు అమరత్వం అజరామమని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డాక్టర్ ఏ.మహేష్ అన్నారు. స్థానిక వీఎంసీ కార్యాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం, స్వయం పాలన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి బ్రిటీష్ పరాయి పాలకులతో పోరాడిన ఈయన త్యాగం గొప్పదని, ఎందరికో స్ఫూర్తిగా రగిలించిన అల్లూరి భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోన్నత శక్తిన్నారు. స్వాతంత్ర్యం పోరాట యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్య పోరాటంలో 27 ఏళ్ల వయస్సులోనే ప్రాణత్యాగం చేసిన గొప్ప వీరుడన్నారు. స్వాతంత్రోద్యమంలో రెండేళ్ళు పాటు బ్రిటిషర్లకు కంటిపై కునికులేకుండా చేసిన వ్యక్తి అల్లూరి సీతారామరాజ న్నారు. ఒక్కడే సైన్యాన్ని నిర్మించుకుని ఉద్యమ బాట సాగించి ఆంగ్లేయుల అరాచకాలకు ఎదురొడ్డి గిరిజన బిడ్డలకు అండగా నిలిచి చివరికి బ్రిటిష్ వారి చేతికి చిక్కిన అమరుడు అల్లూరన్నారు. నిర్లక్ష్యానికి గురైన జాతుల అభ్యున్నతికి మన్యం వీరుడు అల్లూరి చేసిన పోరాట త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అందరికీ మేలు జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఈ ప్రభాకర్‌రావు, సీఎంహెచ్‌వో పీ.రత్నావళి, ఎస్ఈలు రామ్‌మోహన్‌రావు, నరసింహమూర్తి, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో..

స్వాతంత్ర్య సమరయోదుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి స్థానిక కలెక్టర్ కార్యాలయంలో గురువరం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జీ.సృజన, ఇతర అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన్యం వీరుడైన అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. తెలుగు ప్రజల పౌరుషాన్ని ప్రపంచానికి చిటిచెప్పిన మహోన్నతుడు అల్లూరి అని కొనియాడారు. మన్యం ప్రజల్లో తీసుకువచ్చిన చైతన్యం అనేకమంది ప్రజలకు స్వేచ్ఛావాయువులు పీల్చుకునేందుకు బ్రటీష్‌వారిపై ఆయన చేసిన పోరాటం, త్యాగం ఎప్పటికీ నిలిచే ఉంటుందన్నారు. సమాజానికి ఆయన అందించిన స్ఫూర్తి మార్గంలో నడుస్తూ ఆస్ఫూర్తిని బావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి బీసీ సంక్షేమశాఖ అధికారి కిరణ్మయి, కలెక్టరేట్ పీవో నాగలక్ష్మి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని వేడుకలను ఏపీ స్టేట్ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి ఏపీ స్టేట్ ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఇసుక పాలసీపై క్రెడాయ్ హర్షం

విశాలాంధ్ర-విజయవాడ: నిర్మాణ రంగానికి ముఖ్యమైన ముడి సరుకైన ఇసుక లభ్యతపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఇసుక పాలసీపై క్రెడాయ్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. సామాన్య ప్రజలు, బిల్డర్లు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్రలను కలిసి క్రెడాయ్ ప్రతినిధులు వినతి పత్రం అందించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొత్త పాలసీ తీసుకురావటంపై క్రెడాయ్ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి, అధ్యక్షుడు వైవీ రమణారావు, ప్రధాన కార్యదర్శి బాయన శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నాణ్యమైన ఇసుకను అంతరాయం లేకుండా సరఫరా చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

కరిష్మా మృతిపై పటిష్టంగా దర్యాప్తు చేయాలి

కలెక్టరుకు తల్లిదండ్రుల వినతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): మదర్సాలో మృతి చెందిన కరిష్మా కేసును పటిష్టంగా దర్యాప్తు జరిపించాలని తల్లిదండ్రులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజనను కలిసి వినతి పత్రం అందజేశారు. గురువారం తల్లిదండ్రులతో పాటు బంధువులు పోలీస్ కమిషనర్ పిహెచ్‌డీ రామకృష్ణను కలిసేందుకు వెళ్లారు. అక్కడ డీసీపీని కలిసి వినతి పత్రం అందజేసి, తరువాత జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని జామిమా హిదాయతుల్ మదర్సాలో గుడివాడకు చెందిన కరిష్మా(15) ఆలీమ్ కోర్సు చదువుతుంది. మదర్సా నిర్వహకులు తమ కుమార్తె అనారోగ్యంగా ఉందని, చెప్పి అదే రోజు సాయంత్రం ప్రభుత్వ ఆస్పత్రిలో మృతి చెందింది. సీసీ ఫుటేజీ పరిశీలించన తరువాత గత నెల 27వతేదీ నుంచి వాంతులు అవుతున్నాయని, నిర్వహకులు సమాచారం ఇవ్వలేదని, చనిపోయిన తరువాత చెప్పారన్నారు. తమ కుమార్తె మృతి పై అనుమానాలు ఉన్నాయని, కేసు పటిష్టంగా దర్యాప్తు చేయించాలని కోరారు. కరిష్మా తల్లిదండ్రులతో పాటు బంధువులు, ముస్లీం పెద్దలు అల్తాఫ్ రాజా తదితరులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వారిలో ఉన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

విశాలాంధ్ర-ఎ కొండూరు : మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ నాయకులు కార్యకర్తలు బంద్ చేయించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్ నాయక్ మాట్లాడుతూ నాశనం అవుతుందని అన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఇటీవల నీట్ పరీక్షలురాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు టీ కుసుమంత్ ఈ చెన్నారావు గోపి నాయక్ కార్తీక్ సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 30 ఏళ్ళ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఊరు వాడ అనే తేడా లేకుండా జెండా అవిష్కరణలు, ఆత్మగౌరవ కవాతులు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలేషా మాదిగ పిలుపు నిచ్చారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ప్రకాశం జిల్లా ఈదుమూడి అనే ఒక చిన్న గ్రామంలో 20 మంది యువకులలో 1994 జూలై 7న మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఈనెల 7 నాటికి 30- ఏళ్ళ పూర్తి అవుతుందని దానిని పురస్కరించుకుని ఈ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి లింగాల నరసింహులు మాదిగ,విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు గెంటేడి సుజాత నాయుడు,వేల్పుల సురేష్,కాంపాటి వెంకటేశ్వరరావు, సురేష్, దేవులూరి టోని,చప్పిడి కాశీ,పేటీటి కిషోర్,ఇసుక పల్లి చంటి,మామిడి రాంబాబు, కటికల సైదులు,నకరికంటి సురేష్ పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు ఎన్.టి.ఆర్ జిల్లా విజయవాడ, మొగల్రాజపురం, బోయపాటి మాధవరావు వీధి, శ్రీరామ ప్రియ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.405 కాపురస్తులు **(లేటు) కొమ్మూరు శేషయ్య గారి కుమారుడు మధుసూధనరావు గారి** యొక్క సంఖాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటుకు చెందిన ఒరిజినల్ దస్తావేజులు అనగా దాక్యుమెంటు నెం. **7763/2006, తేదీ : 27-11-2006** (యస్ఆర్.ఒ. మంగళగిరి) మరియు దాని లింక్ దాక్యుమెంటు నెం. **7359/2006, తేదీ 16-11-2006,** (యస్ఆర్.ఒ. మంగళగిరి) మరియు వారి అల్లుడుగారైన వెల్లంకి వెంకటేశ్వరరావు గారి పేరున గల దాక్యుమెంటు నెం. **3093/2006, తేదీ: 20-05-2006** (యస్ఆర్.ఒ. మంగళగిరి) మరియు దాని లింక్ దాక్యుమెంటు నెం.**2632/2006, తేదీ 19-5-2006** వారి ఇంటి వద్ద నుండి సివిల్ కోర్టుల వద్దకు వెళ్ళుచుండగా పి.డబ్ల్యు.డి. గ్రౌండ్స్ వద్ద పోయినది. సదరు దస్తావేజులు ఎవ్వరికైననూ దొరికినచో నాకుగాని, నా క్లయింటుకు గాని అప్పగించ వలెను. అంతేగాని సదరు దస్తావేజుల రీత్యా జరిగిన ఎటువంటి లావాదేవీలు మరియు అన్యాక్రాంతములు నా క్లయింటును గాని, షెడ్యూలు ఆస్తులను గాని ఏ విధముగానైననూ బైండ్ చేయజాలవని మరియు నా క్లయింట్ తీసుకొనబోయే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యత వహించవలసియుంటుందని ముందుగా తెలియజేయడమైనది.

కొల్లు కృష్ణ కిషోర్ కుమార్, బి.ఎస్.సి. బి.ఎల్.,
న్యాయవాది, నోటరీ గాంధీనగర్, విజయవాడ-3,
సెల్: 9849183148, 8919630195.
విజయవాడ, తేది: 04-07-2024

ఇఫ్కో నానో ఫర్టిలైజర్ ప్రమోషన్ క్యాంపెయిన్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: నానో ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడానికి, నానో ఫెర్టిలైజర్ యూసేజ్ ప్రొమోషన్ మహాభియాన్ను ఇఫ్కో జూలై 1, 2024న ప్రారంభించిందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. దీని కింద, ఇఫ్కో ద్వారా 200 మోడల్ నానో విలేజ్ క్లస్టర్లు ఎంపిక చేయబడ్డాయన్నారు. దీని ద్వారా 800 గ్రామాల రైతులకు ఇఫ్కో ద్వారా నానో యూరియా ప్లస్, నానో డీఏపీ, సాగరికలను ధర (ఎంఆర్పీ)పై 25 శాతం రాయితీ ఇస్తోందన్నారు. అందువల్ల రైతులు తమ పొలాల్లో నానో ఎరువులను ఎక్కువగా వాడటం చేయవచ్చును. దీనితో పాటు, డ్రోన్ వ్యవస్థాపకుడికి ఎకరాకు రూ.100 గ్రాంట్ ఇఫ్కో ఇస్తుంది, ఇందువల్ల రైతులు తక్కువ ధరలకు పిచికారీ చేసే సౌకర్యాన్ని పొందుతారన్నారు. ఈ మోడల్ నానో గ్రామాల్లో పంట నాణ్యత, ఉత్పత్తి పెరగడంపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. ఆగస్టు 2021 నుండి జూన్ 26, 2024 వరకు, ఇఫ్కో ఉత్పత్తి చేసిన మొత్తం 7.55 కోట్ల నానో 0.69 కోట్ల నానో డిఏపి బాటిళ్లను రైతులు ఉపయోగించారన్నారు. రైతులకు గరిష్ట ప్రయోజనాన్ని అందించడానికి, ఇఫ్కో 2024-25 సంవత్సరంలో 4 కోట్ల నానో యూరియా ప్లస్ 2 కోట్ల నానో డిఏస్ బాటిళ్లను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ క్రమంలో, ఏప్రిల్ 2024 నుండి, ఇఫ్కో అధిక సాంద్రత కలిగిన నానో యూరియా ప్లాన్ (లిక్విడ్) 20% %ఘ/జచీ% ను రైతులకు అందుబాటులో ఉంచిందన్నారు. ఇది నాణ్యమైన పంట ఉత్పాదకతను పెంచడంలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణను పెంచడంలో కూడా సహాయపడుతుందన్నారు. ఈ మెగా ప్రచారంలో భాగంగా, ఇఫ్కోలోని 36000 సభ్య సహకార సంఘాలు ఇతర సహకార సంఘాల ద్వారా 6 కోట్ల నానో ఎరువుల బాటిళ్లను అందజేయాలని ప్రణాళిక చేయబడింది.

ఎయిర్‌స్ట్రైట్ స్ట్రైయిట్‌నర్‌ను పరిచయం చేస్తున్న డైసన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రోజువారీ సాంకేతికతను మెరుగుపరచాలనే లక్ష్యంతో డైసన్, ఎయిర్‌స్ట్రైట్ స్ట్రెయిట్‌నర్‌ను విడుదల చేసింది. గాలితో తడిగా ఉన్న జుట్టును ఆరబెడుతూనే, చిక్కులు లేకుండా నిటారుగా చేస్తుంది. ఇందులో ఎటువంటి హాట్‌ప్లేట్లు లేవు. ఉష్ణంతో ఎటువంటి డ్యామేజ్ ఉండదు. వివిధ జుట్టు రకాలను దృష్టిలో ఉంచుకుని తయారు చుసిన స్టైలర్‌లు, శరీరం, కదలికలతో సహజమైన స్ట్రెయిట్ స్టైల్‌ను సాధిస్తుంది. అదే సమయంలో వారి జుట్టు దృఢంగా, ఆరోగ్యకరమైన రూపాన్ని, అనుభూతిని అందిస్తుంది. రెండు చేతుల్లో ఉండే జుట్టు కుదుళ్లను, ఒకే యంత్రంతో ఏకకాలంలో ఆరబెట్టడం, స్ట్రెయిట్ స్టైలింగ్ రెండింటినీ ఒక నిర్దిష్ట కోణంలో ఉండేలా అధిక పీడనంతో గాలిని దిగువకు, జుట్టుకు శక్తివంతంగా తాకేలా చేస్తుంది.

రైతులకు వెన్నంటి ఉండే లక్ష్యంతో గోద్రెజ్ ఆగ్రోవెట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గోద్రెజ్ ఆగ్రోవెట్ ఇటీవల తమ చానల్ భాగస్వాముల కోసం నిర్వహించిన కార్యక్రమంలో మూడు కొత్త ఉత్పత్తులను ప్రకటించింది. మొక్కజొన్న, వరికి సంబంధించి ప్రస్తుతమున్న హైబ్రీడ్ విత్తనాల పోర్ట్‌ఫోలియోను మరింత పటిష్టం చేస్తూ కంపెనీ మొక్కజొన్నలో జీఎంహెచ్ 6034, జీఎంహెచ్ 4110లను, వరిలో నవ్యను ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించింది. తద్వారా తమ ఆర్అండ్‌డీ సామర్థ్యాలను పూర్తి స్థాయిలోవినియోగించుకోవడంపై, ప్రతికూల వాతావరణ పరిస్థితులను మరింతగా ఎదుర్కొనే హైబ్రీడ్‌లను ఉత్పత్తి చేయడంపై తమకుగల నిబద్ధతను పునరుద్ఘాటించింది. భారతీయ రైతాంగానికి సేవలందించడం, వారి అభ్యున్నతికి తోడ్పడటంలో కంపెనీకి గల నిబద్ధతను ఈ ఉత్పత్తులు పునరుద్ఘాటిస్తాయి.

విద్యార్థులకు బ్యాగ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: కిసు లెదర్ అర్టిసాన్స్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ వై ఎస్ టి లెదర్ షో రూమ్ నందు చెప్పులు కుట్టుకునీ జీవించు వారి పిల్లలకు లిడ్ క్యాప్ వీసి, ఎండి టి . డోలా శంకర్ చేతుల మీదగా 45మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, విద్యా సామగ్రిని గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ టి షోరూమ్ ఎం డి ఆనంద్ కుమార్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పదిమందికి సహాయం చేసినప్పుడే జీవితానికి సార్థకత

చిక్కిరాల చంద్రశేఖర్ (చందు) .ఫిజికల్ డైరెక్టర్

విశాలాంధ్ర -గన్నవరం : పదిమందికి సహాయం చేసినప్పుడే జీవితానికి సార్థకతని గన్నవరం మండలం దావాజిగూడెం ముక్కముల జగదీశ్వరరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చిక్కిరాల చంద్రశేఖర్ (చందు) నిర్మల(టీచర్ కేసరపల్లి) దంపతులు అన్నారు. గన్నవరం మండలం దావాజిగూడెం లో స్పందన మానసిక వికాస కేంద్రంలో బాలలకు యు.కె (లండన్) లో ఉంటున్న చందు కుమారుడు నికిత్ చంద్ర భోజనాలు ఏర్పాటు చేసారు. ఫిజికల్ డైరెక్టర్ చిక్కిరాల చంద్రశేఖర్ (చందు) మాట్లాడుతూ స్పందన బాలలతో ఒక్కరోజు గడిపి వారితో భోజనం చెయ్యడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు.గన్నవరం ప్రాంతంలో స్పందన లో దివ్యాంగ బాలలకు ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు అందించడం ఎంతో ప్రశంసనీయమని, ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ను ఆయనఅభినందించారు. స్పందన చేస్తున్న సేవాకార్యక్రమాల్లో అండగా ఉంటామని ఫిజికల్ డైరెక్టర్ చందు గారు అన్నారు. చంద్రశేఖర్ కుమార్తె డాక్టర్ జాహ్నవి మాట్లాడుతూ ఒకరికి సహాయం చేసినప్పుడే సంతోషం,ఆత్మ సంతృప్తి వస్తుందని ఆమె అన్నారు. స్పందనలో మానసిక దివ్యాంగులకు చేస్తున్న సేవలు ఫిదా అయ్యానని భవిష్యత్తులో సహాయ సహకారాలు అందిస్తానని డాక్టర్ జాహ్నవి గారు అన్నారు.స్పందన బాలలకు మంచి భోజనాలు ఏర్పాటు చేశారుఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దామెర సీతారామయ్య, కృష్ణా జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు కస్తూరి అప్పారావు,పరసా అజేయ్ మరియు స్పందన సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టండి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పూర్వ ప్రాథమిక విద్యపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా.జీ.సృజన ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గురువారం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యకలాపాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సప్లిమెంటరీ న్యూట్రీషన్ ప్రోగ్రామ్, టీకాలు, ఆరోగ్య పరీక్షలు, పోషణ, విద్య, పూర్వ ప్రాథమిక విద్యను పటిష్టపర్చాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో కార్యకలాపాలు లక్ష్యాలకు అనుగుణంగా సాగాలన్నారు. పూర్వవిద్య అనేది భవిష్యత్తు అభ్యసనానికి గట్టి పునాది వేస్తుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని మార్గదర్శకాల మేరకు ఈ పూర్వ పాఠశాల విద్యనందించాలని, మెనూ ప్రకారం పోషకాహారాన్ని అందించాలన్నారు. పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధక చట్టం పటిష్ట అమలు, ఇంటర్నల్ ఫిర్యాదుల కమిటీల ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. వన్‌స్టాప్ సెంటర్, చిల్డ్రన్ హోమ్, స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీ, మిషన్ శక్తిపై చర్చించారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, డీపీపీవో రాజేశ్వరరావు పాల్గొన్నారు.

క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 10న సీఎం చంద్రబాబును స్వయంగా కలిసి వివరిస్తామని నేషనల్ క్రిస్టియన్ బోర్డు జాతీయ అధ్యక్షులు జాన్ మస్కి తెలిపారు. చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం క్రైస్తవులకు అండగా నిలబడి అభివృద్ధికి సహకరించాలని కోరారు.గురువారం గాంధీనగర్ ఐలాపురం హోటల్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో జాన్ మస్కి మాట్లాడుతూ రాష్ట్రంలో 175 ఎమ్మెల్యే సీట్లు ఉంటే చట్టపరంగా క్రైస్తవులకు ఒక్క ఎమ్మెల్యే సీటు కేటాంచకపోవడం దురదృష్టకరం అన్నారు. 1శాతం రిజర్వేషన్లు ఉన్న ఇతర కులాలవారికి ఎమ్మెల్యే సీట్లు కేటాయించారని అవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే సీటు ఇవ్వకపోయిన కనీసం నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తామన్నారు.ఈ ప్రభుత్వంలో కనీసం అప్పుడైనా మా బాధలు చెప్పుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో క్రైస్తవులపై విపరీతంగా దాడులు జరిగాయన్నారు. చంద్రబాబు నాయుడు గత పరిపాలనలో క్రైస్తవులు పైన ఏటువంటి దాడులు జరగలేదని ప్రసుత్త పాలనలో కూడా మతోన్మాద శక్తుల మాపై దాడులు చేయకుండా మమల్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రాభివృద్ధిలో మేమంతా భాగస్వాములు ఉంటామని ప్రభుత్వం బాగుండాని తామంత ప్రార్ధనలు చేస్తామని మాకు రక్షణ ఉండాలని డిమాండ్ చేశారు. క్రైస్తవుల శ్మశనవాటికలు లేవని కబ్జాకు గురైన ప్రార్ధన మందిరాలు స్థలాలను గుర్తించి క్రైస్తవులకు కేటాయించాలని కోరారు.ఉద్యోగాలు, విద్యా అవకాశాలు కల్పించాలన్నారు.గత ప్రభుత్వం దాడులు చేయడంతో పాటు క్రైస్తవ సంస్థల స్థలాలు కబ్జా చేసిందని జాన్ మస్కి మండిపడ్డారు.ఈ సమావేశంలో నేషనల్ క్రిస్టియన్ బోర్డు రాష్ట్ర అధ్యక్షులు బి నవీన్ కుమార్, కార్యదర్శి డేవిడ్ మార్క్, కోశాధికారి శేఖర్ బాబు,సభ్యులు అమృతరావ్,సుందర్ పాల్, పీటర్ పాల్గొన్నారు.

విజయ మిల్క్ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-తిరువూరు: క్లస్టర్ లక్ష్మీపురం పాలకేంద్రం ఆఫీస్ లో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ ఆంజనేయులు పుట్టినరోజు వేడుకలును మేనేజర్ టి.సాంబశివ మూర్తి,జిల్లా ట్రస్ట్ సభ్యులు పల్నాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం ఘనవిజయంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ పాడి రైతులు సంక్షేమం కోసం,వారి అభివృద్ధి నిరంతరం పనిచేస్తూ, సంఘాలను బలోపేతం చేస్తూ,పాడి పరిశ్రమను రైతుల్ని వారి దైనందన జీవితంలో ఆర్థికంగా అభివృద్ధి చేస్తూ,వారికీ తోడ్పాటు అందించే సాంకేతిక వనరులు ఉపయోగించి రైతులు లాభసాటిగా పాడి పరిశ్రమ నిర్వహించే విధంగా ఆచరణలో చూపించి కృష్ణ మిల్క్ యూనియన్ ని ఒక రోల్డ్ మోడల్ గా తీర్చిదిద్దాలని సంకల్పంతో అకుంఠిత దీక్షతో, ప్రపంచ పటంలో పాడి పరిశ్రమ అనేది భారతదేశంలో కృష్ణా మిల్క్ యూనియన్ రైతులకి గిట్టుబాటు ధర,ప్రోత్సకాలు, మార్కెట్లో వినియోగదారుడు అభిరుచి కానుగుణంగా సరైన నాణ్యత పద్ధతులు పాటించి వినియోగదారుని నమ్మకాన్ని పెంచింది,రైతులకు డాక్టర్స్ చే ఇంటి వద్ద వైద్యం,సబ్సిడీకి దాణా, క్షీర బంధు కళ్యాణమస్తు వంటి పథకాల రూపకల్పన చేశారని తెలిపారు.

అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి

విశాలాంధ్ర- కంచికచర్ల: స్థానిక గ్రంథాలయంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి కార్యక్రమాల్ని గురువారం ఘనంగా నిర్వహించడమయినది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు గురువారం అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లైబ్రేరియన్ రంగిశెట్టి వెంకటేశ్వర్లు, హెచ్ ఎమ్. కనకారావు,బి.డి.సి నిర్వాహకులు ఆవుల పెరయ్య,గ్రంథాలయ పాఠకులు నాగవరపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పుష్పలు అర్పించి నివాళు లర్పించారు. గ్రంథాలయ అధికారి ఆయన స్వాతంత్ర్య ఉద్యమం కోసం చేసిన పోరాటాలను తెలియజేసారు.

సఫాయి కార్మికులకు మేలైన ప్రయోజనాలు

- కార్మికుల సమస్యల పరిష్కారంలో కమిషనర్ చొరవ అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా గుంటూరు నగరపాలక సంస్థలో సఫాయి కార్మికులకు మేలైన ప్రయోజనాలు కల్గుతున్నాయని, కార్మికుల సమస్యలు పరిష్కారంలో నగర కమిషనర్ చొరవ అభినందనీయమని జాతీయ సఫాయి కర్మచారి కమీషన్ సభ్యులు డాక్టర్ పీపీ వావ అన్నారు. గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సఫాయి కర్మచారి కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు, ప్రొహిబిషన్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ యాజ్ సీవెంజర్స్ రీహాబిలిటేషన్ యాక్ట్ 2013పై జాతీయ సఫాయి కర్మచారి కమీషన్ సభ్యులు డాక్టర్ వావ నగరపాలక సంస్థ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, సఫాయి కర్మచారి సంఘాల ప్రతినిధులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ప్రజారోగ్య కార్మికులకు ఇన్సూరెన్స్ పాలసీల ప్రీమియం గుంటూరు నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచే చెల్లించడం, ఔట్‌సోర్సింగ్ కార్మికులు ప్రమాదవశాత్తు మరణించినా లేదా 60 ఏళ్లు నిండినా వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను నియమించడం ద్వారా నగర కమిషనర్ కీర్తి చేకూరి కార్మికులకు అండగా ఉంటున్నారని తెలిపారు. నగరంలోని సఫాయి కార్మికులు, ఆయా సంఘాల ప్రతినిధుల నుంచి వివిధ సమస్యలపై పలు అర్జీలు అందాయని, జీఎంసీ పరిధిలో వాటిని వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాల్సిన వాటికి సంబంధించి ప్రతిపాదనలు తనకు కూడా పంపితే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. నగర కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహించే సఫాయి కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. తొలుత ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కోట మాల్యాద్రి, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ శానిటేషన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సోమి శంకరరావు, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈ.మధుబాబు, సఫాయి కార్మికుల సమస్యలపై జాతీయ సఫాయి కర్మచారి కమీషన్ సభ్యులు డాక్టర్ పీపీ వావ దృష్టికి తెచ్చి, వినతిపత్రాలు అందించారు. సమావేశంలో జీఎంసీ అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ, డిప్యూటీ కమిషనర్లు టి.వెంకట కృష్ణయ్య, సీహెచ్ శ్రీనివాస్, వెంకటలక్ష్మీ, ఎస్ఈ శ్యాం సుందర్, సీఎంఓహెచ్ డాక్టర్ ఆషా, ఎంహెచ్ఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

కరిష్మా మృతిపై విచారణ జరపాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల : విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లోని మదర్సాలో అనుమానాస్పదంగా మారిన ముస్లిం విద్యార్థిని కరిష్మా మృతిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వెంటనే న్యాయం చేయాలని భారత ప్రజాస్వామ్య లౌకిక రాజ్యంగా పరిరక్షణ సమితి నాయకులు షేక్ సుభాని విజ్ఞప్తి చేశారు. గురువారం దుగ్గిరాల ముర్తుజానగర్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరిష్మా తల్లిదండ్రులు కరిష్మా మృతి వెనుక ఏదో పెద్ద కారణం ఉందని అనుమానాలు వ్యక్తపరుస్తు న్నారని, కరిష్మా మరణానికి కారణం దాచేందుకు మదర్సా వారు ఫుడ్ పాయిజన్ అంటూ కేసును తప్పుదోవ పట్టించారంటు తల్లిదండ్రులు ఆరోపిస్తు న్నారన్నారు. కరిష్మా మృతిపై సమగ్ర దర్యాప్తు చేసి అనుమానాలు నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నేతలు షేక్ జాను సాహెబ్, షేక్ జాన్ సైదా పాల్గొన్నారు.

రైతులు తప్పనిసరిగా భూసార పరీక్ష చేయించుకోవాలి

విశాలాంధ్ర- కంచికచర్ల: వ్యవసాయంలో పాటించవలసిన సస్యరక్షణ చర్యలను గురించి రైతులకు గురువారం స్థానిక రైతు సేవా కార్యాలయంలో అవగాహన సదస్సు జరిగినది. జిల్లా వనరుల కేంద్రం విజయవాడ సహాయ వ్యవసాయ సంచాలకులు మనీషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రైతుల పొలాలను సందర్శించి చీడపీడల నివారణ, పురుగుమందుల వినియోగం గురించి రైతులకు వివరించారు. రైతులందరూ చేయించుకొని వాటీ యొక్క ఫలితాలను పొందవలసినదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ ఐ కె శ్రీనివాస్, కంచికచర్ల మండల వ్యవసాయ అధికారి కే విజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం శ్రీనివాస్, పి అనీష్, కే సాయి తేజ పలువురు రైతులు పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో రైతులకు విత్తనాలు వెదజల్లే పద్ధతిపై శిక్షణా తరగతులు నిర్వహించారు.

మహిళా హక్కుల కోసం పోరాడిన మానికొండ సూర్యవతి

విశాలాంధ్ర-ఏ కొండూరు : స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే మానికొండ సూర్యావతి మహిళా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేశారని మహిళా సంఘం ఏ కొండూరు మండల కార్యదర్శి ఆళ్ల ఉమాదేవి అన్నారు. మండలంలోని చీమలపాడు మెయిన్ సెంటర్లో మానికొండ సూర్యవతి 31వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సూర్యావతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఉమా దేవి మాట్లాడుతూ సూర్యావతి మరణించి 31 సంవత్సరాలు గడిచిన మహిళల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మహిళల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని అత్యాచారాలకు వ్యతిరేకంగా మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల కొరకు పోరాడారని అన్నారు మైనర్ బాలికలకు వివాహాలు జరక్కుండా ఉద్యమించారని మహిళల హక్కుల కొరకు శాసనసభలో తన వాడిని వినిపించారని వినిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు టి విజయలక్ష్మి కే కృష్ణకుమారి ఎం స్వరాజ్యం పి పద్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

విశాలాంధ్ర - గుడివాడ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని కృష్ణాజిల్లా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పలు అంగన్‌వాడీ స్కూల్‌లోని చిన్నారులకు ఉచితంగా స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు యక్కలి మణిదీప్ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం తీసుకువచ్చేందుకు ప్రాణ త్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన కోణిజేటి రోశయ్య లాంటివారిని ఆదర్శంగా తీసుకొవలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ఆర్యవైశ్య ప్రముఖులు కొత్త వీరయ్య, కొత్త మురళి, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-చల్లపల్లి : జాతీయపతాక రూపశిల్పి పింగళి వెంకయ్య వర్ధంతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి, వంగవీటి మోహనరంగా జయంతిని పురస్కరించుకుని స్థానిక సీయోను వృద్ధాశ్రమంలో అనాథ వృద్ధులకు అన్నదానం జరిగింది. పినిశెట్టి నిరంజన్, ట్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం చేశారు.